# ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే వైద్య సేవలు పొందాలి

**-చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**

**తిమ్మాపూర్, జూన్ 16(ఆంధ్రప్రభ) :** ప్రైవేటు ఆసుపత్రుల బారినపడకుండా ప్రభుత్వ ఆసుపత్రులు వైద్య సేవలు ఉచితంగా పొందాలని ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ కోరారు.సోమవారం ఆయన ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్‌లో తిమ్మాపూర్ మండల పరిధిని వివిధ గ్రామాలకు చెందిన లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ పేదలకు వైద్యం అందించేందుకు ప్రభుత్వ ఆసుపత్రులు ఆరోగ్య కేంద్రాల్లో సౌకర్యాలను మెరుగుపరిచిందన్నారు. ప్రజల ఆరోగ్య సమస్యలు తీర్చేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని చెప్పారు. వైద్యపరమైన సమస్యలతో బాధపడే వారు తనను సంప్రదిస్తే సలహా, సూచనలు ఇస్తానని ఎమ్మెల్యే చెప్పారు. ప్రైవేటు ఆస్పత్రుల్లో బిల్లుల చెల్లించలేక సతమతయ్యే వారికి ఆర్థికంగా చేదోడుగా నిలవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయం అందించి ఆదుకుంటుందని ఆయన చెప్పారు. ప్రైవేటు ఆస్పత్రుల్లో చేరి వైద్యం పొందిన పేదలు సకాలంలో దరఖాస్తు చేసుకుంటే నిర్ణీత సమయంలోనే ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయాన్ని అందిస్తామని ఎమ్మెల్యే కవ్వంపల్లి చెప్పారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి

**-55 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ:**
15వ విడతలో తిమ్మాపూర్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 55 మంది లబ్దిదారులకు రూ. 15,07,500 మంజూరైనట్లు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు. వాటిని చెక్కుల రూపంలో పంపిణీ చేసి ఉన్నట్టు ఆయన వివరించారు. ఎవరైనా ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్య సేవలు పొందిన వారు సీఎంఆర్ఎఫ్ ద్వారా లబ్ధి పొందాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేష్, మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, గోపు మల్లారెడ్డి మామిడి అనిల్ కుమార్, కొత్త తిరుపతి రెడ్డి కుంట రాజేందర్ రెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, రాములు యాదవ్, బుదారపు శ్రీనివాస్, రెడ్డి గాని రాజు, ఎలుకపెల్లి సంపత్, ఎండి ఆశిక్ పాష, పోలు రాము, రమేష్, ఎండి రజాక్ తోపాటు అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కాశిపాక రాజేష్ కు ఘనంగా సన్మానం

**కరీంనగర్, జూన్ 16(ఆంధ్రప్రభ) :** టిపిసిసి ప్రకటించిన కార్యవర్గంలో పీసీసీ జనరల్ సెక్రటరీగా నియమితులైన కాశిపాక రాజేష్ తొలిసారి కరీంనగర్ పర్యటన సందర్భంగా జిల్లాకు చెందిన పార్టి శ్రేణులు ఘన స్వాగతం పలికారు.డీసీసీ కార్యాలయంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు చింతల కిషన్, మూల జైపాల్, జొన్నాల రమేష్, బట్టు రాజేందర్ పూల బొకె అందించి శాలువాలతో సన్మానించారు.అనంతరం మాట్లాడుతూ కాశిపాక రాజేష్‌కు టీపీసీసీ కార్యవర్గంలో జనరల్ సెక్రేటరీగా అవకాశం ఇవ్వటం సంతోషకరమన్నారు.రాబోయే కాలంలో ఆయన మరిన్ని పదవులు అధిరోహించాలని వారు కోరారు.

## 18న మండల స్థాయి స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్స్

**గంగాధర, జూన్ 16(ఆంధ్రప్రభ):** మండల స్థాయి స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్స్ ఈనెల 18 న గంగాధర మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందని ఫిజికల్ డైరెక్టర్ బాబు శ్రీనివాస్ సోమవారం తెలిపారు. ఆదిలాబాద్, కరీంనగర్ హకీంపేట్‌లో అడ్మిషన్స్ కొరకు మండల స్థాయి ఎంపిక పోటీలను నిర్వహించడం జరుగుతుందని పిడి శ్రీనివాస్ వివరించారు. ఎంపిక పోటీల్లో పాల్గొనే విద్యార్థులు జనన ధ్రువీకరణ 1 సెప్టెంబర్ 2016 నుండి 31 ఆగస్టు 2017 మధ్య జన్మించి మూడో తరగతి పూర్తి చేసి నాలుగవ తరగతి చదువుతున్న విద్యార్థులు మాత్రమే అర్హులని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొనుటకు అర్హులు అని మండల విద్యాధికారి ప్రభాకర్ రావు, పిడి బాబు శ్రీనివాస్‌లు తెలిపారు.

## చోరీ కేసులో నిందితుడు అరెస్ట్

**- బంగారు ఆభరణాలు స్వాధీనం**



నిందితుడి అరెస్టు చూపిస్తున్న సీఐ ఎస్సై

**గంగాధర, జూన్ 16(ఆంధ్రప్రభ) :** గంగాధర మండలం వెంకటాయపల్లి గ్రామంలో ఇటీవల జరిగిన చోరీ కేసులో నిందితున్ని అరెస్టు చేసి బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు చొప్పదండి సిఐ ప్రదీప్ కుమార్ ఎస్సై బి వంశీకృష్ణలు తెలిపారు. సోమవారం గంగాధర పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన పిట్టల అరవింద్, గ్రామం రామారావుపల్లి మండలం చందుర్తి అనే నిందితుని అరెస్టు చూపిస్తూ అతని వద్ద నుండి మూడు తులాల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. గత నాలుగు రోజుల క్రితం ఇద్దరు నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుండి 20 తులాల బంగారాన్ని స్వాధీనం చేసుకుని అరెస్టు చేసి జైలుకు తరలించడం జరిగిందని పోలీసులు తెలిపారు. కేసుకు సంబంధించిన మిగిలిన నిందితుల కోసం గాలింపు చర్యలు కొనసాగిస్తున్నామని త్వరలోనే వారిని పట్టుకుని మిగతా బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకుంటామని సిఐ ప్రదీప్ కుమార్,ఎస్సై బి వంశీకృష్ణలు తెలిపారు.

## బిసి బిల్లుకు చట్టబద్ధత కల్పించని ప్రభుత్వం

**కరీంనగర్, జూన్ 16(ఆంధ్రప్రభ) :** విద్యా, ఉపాధి, ఉద్యోగం, రాజకీయ రంగాల్లో బీసీలకు 42శాతం రిజర్వేష న్లను కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన బిల్లు ఇప్పుడు స్థానిక సంస్థలలో అమలు పరిచిన తరువాతనే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని బిసి కుల సంఘాలు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.ప్రభుత్వం ఆగమేఘాల మీద కుల గణనచేసి బీసీ రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెడితే అన్ని రాజకీయ పార్టీలు బిల్లుకు ఆమోదం తెలిపాయని, కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాత్రం బిల్లును గవర్నర్‌కు పంపి ముఖ్యమంత్రి చేతులు దులుపుకున్నారని వారు అన్నారు.ప్రభుత్వంలోకి రాకముందు మేము అధికారంలోకి వచ్చిన 6 నెలల్లోనే కులగణన నిర్వహిస్తామని, కమిషన్ నివేదిక ఆధారంగా స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్లను 28శాతం నుంచి 42శాతానికి పెంచి 23,973మంది బీసీలకు రాజకీయ ప్రాతి నిధ్యం కల్పిస్తామని, స్థానిక సంస్థల్లో బీసీ రిజజర్వేషన్స్‌లో ఉపవర్గీకరణ అమలు చేస్తామని కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించి విస్మరించిందన్నారు. ప్రభుత్వం బిసిల బిల్లులను ఆటకెక్కించే ఉద్దేశమే తప్ప మరేమీ లేదని అన్నారు.



చెడిపోయిన హైమాస్ లైట్లు

## వెలగని హైమాస్ లైట్లు

**-పట్టించుకోని గ్రామపంచాయతీ**

**గంగాధర, జూన్ 16(ఆంధ్రప్రభ)** :రాత్రివేళ ప్రజలకు వెలుగులు అందించేలా ఏర్పాటుచేసిన హైమాస్ లైట్లు చెడిపోయి నెలలు గడుస్తున్న పంచాయతీ అధికారులు పట్టించుకోకపోవడంతో తాము చీకట్లోనే నడవాల్సి వస్తుందని అవార్డు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గంగాధర మండలం లక్ష్మీదేవిపల్లి పోచమ్మ వాడలో ఏర్పాటుచేసిన హైమాస్ లైట్లు కాలిపోయి నెలలు గడుస్తున్న స్థానిక గ్రామపంచాయతీ అధికారులు పట్టించుకోకపోవడంతో రాత్రివేళ వెలుగులను ఇవ్వడం లేదని వార్డు ప్రజలు తెలిపారు. ప్రస్తుత వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా వెంటనే హైమాసులైట్లను గ్రామపంచాయతీ రిపేర్ చేసి వెలిగేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## ఓటర్ లిస్టులో స్థానికంగా లేని వ్యక్తుల పేర్లు తొలగించాలి

**కరీంనగర్, జూన్ 16(ఆంధ్రప్రభ) :** ఓటర్ లిస్టులో స్థానికంగా లేని వ్యక్తుల పేర్లు తొలగించాలని జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ అజీమ్ నగరపాలక సంస్థ కమీషనర్‌కు సమర్పించిన వినతి పత్రంలో పేర్కొన్నారు. సమగ్ర సర్వే జరిగిన ఆధారంగానే ఓటర్ లిస్టు నమోద కార్యక్రమం చేయాలని కోరారు. ఓటర్ లిస్ట్ నమోదు కార్యక్రమంలో స్థానికంగా లేని వ్యక్తులు ఇక నివాసం లేని వ్యక్తుల పేర్లు చాలా మంది ఒక్కోక్క డివిజన్‌లో 500 నుంచి 1000 దాక ఉన్నాయని, స్థానికంగా లేని వాళ్ళు ఒక బూత్‌కి 200 నుంచి 300 మంది ఉన్నారని పేర్కొన్నారు. దీనిపై విచారణ జరిపి డిలిమిటేషన్ చేయాలని కోరారు.

## బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలకు విద్యార్థిని ఎంపిక

**కరీంనగర్ కల్చరల్, జూన్ 16(ఆంధ్రప్రభ) :** నగరంలోని పారమిత ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి చదువుతున్న విద్యార్థిని పి. స్మిత రెడ్డి ఇటీవల అండర్ 17 బాలికల విభాగంలో నిజామాబాద్ జిల్లాలో నిర్వహించిన 6వ రాష్ట్రస్థాయి జూనియర్ బాలికల బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలో పాల్గొని అత్యంత ప్రతిభ కనబరచి బంగారు పతకం సాధించి, 6వ జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపిక అయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ తెలిపారు. ఇటీవల తెలంగాణా రాష్ట్ర బాక్సింగ్ అసోషియేషన్ క్రీడా సమాఖ్య వారి ఆద్వర్యంలో నిజామాబాద్‌లో నిర్వహించిన పోటీలలో నిర్వహించిన 6వ రాష్ట్ర స్థాయి జూనియర్ బాలికల బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలో 75 - 80 కేజీల విభాగంలో బంగారు పథకం సాధించి,జూన్ 18 నుండి 25 వరకు హరియాణా రాష్ట్రంలోని రోహతక్ లో జాతీయ స్థాయి బాక్సింగ్ పెడరేషన్ ఆఫ్ ఇండియా వారు నిర్వహించబోయే 6వ జాతీయ స్థాయి బాక్సింగ్ చాంపియన్ షిప్ పోటీలలో పాల్గొంటున్నది. పి. స్మిత రెడ్డిని బాక్సింగ్‌కోచ్ ఎ. రామక్రిష్ణను పాఠశాల చైర్మన్ డా. ఇనుగంటి ప్రసా దరావు అభినందించారు. పాఠశాల డైరెక్టర్లు ప్రసూన, రాకేష్, రశ్మిత, అనుకర్ రావు, వినోదరావు, వి.యు.ఎం.ప్రసాద్, టి. యస్వి.రమణ, హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత సమన్వయకర్త శ్రీనాథ్ హర్షం వ్యక్తం చేశారు.



సర్టిఫికేట్ అందిస్తున్న ప్రధానోపాధ్యాయులు బాలాజీ

## ప్రభుత్వ భూమికి హద్దులు నిర్ణయించి స్వాధీనం చేసుకోవాలి

**కరీంనగర్, జూన్ 16(ఆంధ్రప్రభ) :** తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ రెవెన్యూ పరిధిలోని 574 సర్వే నెంబర్లో గల 13 ఎకరాల 18 గుంటల ప్రభుత్వ భూమిని భూభారతి పోర్టల్లో ప్రొహిబిటెడ్ లిస్టులో చేర్చడంతో పాటు సర్వే నెంబర్‌కు హద్దులు నిర్ణయించి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని సిపిఐ నాయకులు జిల్లా అడిషనల్ కలెక్టర్ లక్ష్మీకిరణ్‌కు ప్రజావాణిలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ తిమ్మాపూర్ మండలం లోని నుస్తులపూర్ రెవెన్యూ పరిధిలో 574 సర్వే నెంబర్‌లోని 13 ఎకరాల18 గుంటల ప్రభుత్వ భూమి ఉందని ఇది కొన్ని సంవత్సరాలుగా జ్యోతిష్మతి కళాశాల యజమాన్యం ఆక్రమించి భవనాలు నిర్మించిందని దీనిపై ఇప్పటికి ఎవరు చర్యలు తీసుకోకపోవడంతో కళాశాల యజమాన్యం ప్రభుత్వ భూమిలో ఏదేచ్ఛగా భవనాలు నిర్మించి తరగతులు నిర్వహిస్తుందన్నారు. కరీంనగర్ హైదరాబాద్ నేషనల్ హైవేకు సమీపంలో ఉన్న సుమారు 150 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. జిల్లా అధికారులు వెంటనే స్పందించి ఈ యొక్క సర్వే నంబర్లు కొలతలు వేసి స్వాధీన పరుచుకోవాలని లేకుంటే సిపిఐ ఆధ్వర్యంలో నిరుపేదలతో ఆక్రమిస్తామని ఆయన హెచ్చరించారు.ఈ వినతి పత్రం సమర్పించిన వారిలో సిపిఐ నగర సహాయ కార్యదర్శిలు పైడిపల్లి రాజు, న్యాలపట్ల రాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్, ఉపాధ్యక్షులు కలుకం సాగర్ తదితరులు అందజేశారు.



వినతి పత్రం అందిస్తున్న సిపిఐ నాయకులు

## 30వ డివిజన్ రోడ్లు బాగు చేయాలని వినతి

**కరీంనగర్, జూన్ 16(ఆంధ్రప్రభ) :** కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 30వ డివిజన్ మారుతినగర్‌లోని రోడ్ల పరిస్థితిని వివరిస్తూ ప్రజావాణిలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ కి వినతి పత్రం అందజేశారు. మారుతినగర్ నివాసులు హామ్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు ధనపురి సాగర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి కాలనీలోని రోడ్లు అధ్వాన్నంగా మారి అనేక ఇబ్బందులకు గురవుతున్నామని, ఇక వర్షాకాలం వచ్చిందంటే తమ కాలనీ ప్రజలు నడవడానికి కూడా ఇబ్బంది పడాల్సిన పరిస్థితి నెలకొన్నాయన్నారు. ఇది ఇలా ఉంటే 30 రోజుల క్రితం కొత్త నల్ల పైపులైన్ల కోసమని తవ్వి నల్ల కనెక్షన్స్ ఇచ్చి సరిగ్గా పూడ్చకపోవడం వల్ల తమ సమస్యలు రెట్టింపు అయ్యాయని, రోడ్ల పరిస్థితిని గమనించి , కొత్త రోడ్ మంజూరు చేయాల్సిందిగా , అది సాధ్యం కాదనుకుంటే రోడ్లకు మరమ్మత్తులు చేసి, సమస్య పరిష్కరించాల్సిందిగా మున్సిపల్ కమిషనర్‌కు విన్నవించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు ధనపురి సాగర్, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.



వినతి పత్రం అందిస్తున్న ధనపురి సాగర్

**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**
నమోదిత కార్యాలయం: 501, సల్కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ-110025 సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా ఉ॥11.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరి యు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

**వేలం తేది : 26-06-2025న ఉ॥11.00గం॥లకు**

| క్ర.సం. | శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు |
|---|---|---|---|
| 1 | జూబ్లీహిల్స్ | 103942513614 | నాగుల షాలిని |

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.
సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్